Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 124 | Friday 16.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 124 | బుధవారం 16. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

## తెలంగాణలో మరో... మూడురోజులు వానలే..

హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : తెలంగాణలో రాబోయే మూడురోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. దక్షిణ మధ్యప్రదేశ్ మధ్య నుంచి ఛత్తీస్‌గఢ్, జార?ండ్, ఒడిశాల మీదుగా దక్షిణ గ్యాంజెటెక్ పశ్చిమ బెంగాల్ వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని. సగటున సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. అలాగే, దక్షిణ మధ్యప్రదేశ్‌లో ఉన్న ఉపరితల ఆవర్తం విదర్భ, మరాఠ్వాడ, ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక, దక్షిణ ఇంటీరియర్ కర్నాటక మిగతా 2 లో

## సీఆర్డిఏ 46 ఆథారిటీ నిర్ణయాలకు....

# కేబినెట్ ఆమోదం

### ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రివర్గంలో కీలక చర్చ నెం.2 స్థానంలో ఉన్నామంటే మనం ఇంకా గట్టిగా కృషి చేయాలని అర్థం: సీఎం చంద్రబాబు





అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఏపీ సచివాలయంలో ముఖ్య మం త్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం అయింది. దాదాపు 24 అజెండా అంశాలతో మంత్రివర్గ సమావేశం జరుగుతోంది. జాతీయ ఎస్సీ కమిషన్ నుంచి వచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రివర్గంలో కీలక చర్చ జరుగుతోంది. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికను శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. జాతీయ ఎస్సీ కమిషన్ పరిశీలన తర్వాత తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక వచ్చింది. ఈ క్రమంలో ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. దీనిపై మంత్రివర్గంలో చర్చించి తుదినిర్ణయం తీసుకోనుంది. అలాగే మంత్రి వర్గం సీఆర్డిఏ 46 ఆథారిటీ నిర్ణయాలకు ఆమోదం తెలిపనుంది. అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్లకు ఆమోదం తెలిపనుంది. ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. రూ. 617 కోట్లతో అసెంబ్లీ బేస్ మెంట్ ం జీ ం 3 ం వ్యూయింగ్ ప్లాట్ ఫాంలు ం పనోరమిక్ వ్యూ (బిల్టప్ ఏరియా 11.22 లక్షల చదరపు అడుగులు,ఎత్తు 250 మీటర్లు) అసెంబ్లీ నిర్మాణానికి టెండర్లలో ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థకు ఎల్‌ఓఏ ఇచ్చేందుకు ఆమోదం తెలపనుంది. రూ.786 కోట్లతో హైకోర్టు బేస్ మెంట్ ం జీ ం 7 అంతస్తుల్లో నిర్మాణం, బిల్డప్ ఏరియా 20.32 లక్షల చదరపు అడుగులు ఎత్తు 55 మీటర్లు... ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థకు ఎల్‌ఓఏ ఇచ్చేందుకు మంత్రి వర్గం ఆమోదించనుంది. అలాగే పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) 5వ సమావేశం నిర్ణయాలను ఆమోదిస్తుంది. రూ. 30, 667 కోట్ల పెట్టుబలతో 16 సంస్థల ఏర్పాటుకు ఇటీవల ఎస్ఐపీబీలో నిర్ణయం తీసుకుంది. వీటి ద్వారా 32,133 ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది. శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, గుంటూరు , చిత్తూరు, కడప, అనంతపురం ఉమ్మడి జిల్లాలో సీనరేజీ ఫీజు వసూలు కాంట్రాక్టు గడువు పెంచే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. విశాఖ ఐటీ హిల్స్‌లో టీసీఎస్‌కు 21.66 ఎకరాల భూమిని రూ. 99 పైసలకు లీజు ఇచ్చేందుకు అంగీకారం తెలపనుంది. టీసీఎస్ ఏర్పాటు ద్వారా రూ.1370 కోట్ల రూపాయల మేర పెట్టుబడులు రావటంతో పాటు 12 వేల మందికి మిగతా 2 లో

## విజయసాయిరెడ్డికి... నోటీసులు జారీ..



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 18వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. విజయవాడ సీపీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. గతంలో లిక్కర్ స్కామ్ కేసుపై సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సాక్షిగా వాంగ్మూలం ఇచ్చేందుకు రావాలంటూ సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. సీఆర్పీసీ సెక్షన్ 160 కింద సాయిరెడ్డికి నోటీసులు జారీ చేసినట్లు సిట్ బృందం వెల్లడించింది. ఇదిలా ఉండగా.. మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బంధువు, వైసీపీ ప్రభుత్వ మిగతా 2 లో

## ఉదయ్ కుమార్ రెడ్డికి... సుప్రీం నోటీసులు..




న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : వైఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు, మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుపై మంగళవారం సుప్రీంకోర్టు కీలక విచారణ జరిపింది. వివేకా హత్య కేసులో నిందితుడు గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి మిగతా 2 లో

## చంద్రబాబు రాబోయే వంద సంవత్సరాల గురించి... ఆలోచిస్తారు

### అమరావతి అభివృద్ధిలో మరో కీలక ఘట్టం.. : మంత్రి నారాయణ ప్రకటన



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : రాజధాని గ్రామం అనంతవరంలో మంత్రి నారాయణ మంగళవారం పర్యటించారు. రాజధాని నిర్మాణ పనులకు అవసరమైన గ్రావెల్ లభ్యత, మైనింగ్‌ను పరిశీలించారు. రెండో విడత భూ సమీకరణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. రెండో విడత భూ సమీకరణ అంశంపై రైతుల్లోనూ మిశ్రమ స్పందన వచ్చింది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... 2014-19లో ఇచ్చిన టెండర్లకు గత జగన్ ప్రభుత్వం డబ్బులు ఇవ్వలేదని అన్నారు. చాలా లీగల్ హర్డిల్స్ మిగతా 2 లో



## దమ్ముంటే కాకాణిని... అప్పగించండి..

### వైసీపీ నేతలకు సోమిరెడ్డి సవాల్

నెల్లూరు, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : మాజీ మంత్రి కాకణి గోవర్ధన్ రెడ్డి మోసాలకు వ్యతిరేకంగా పోరాడిన తనపై అక్రమ కేసులు పెట్టించారని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. కరోనా ఆనందయ్య మందు కేసులో ఇవాళ(మంగళవారం) నెల్లూరు రైల్వే కోర్టుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. నర్మదా రెడ్డి ఆనందయ్య మందును ఆన్‌లైన్లో అమ్మకాలు పెట్టారని చెప్పారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విలేకరులతో మిగతా 2 లో

## వీకెండ్ రాజకీయాలు... చేయొద్దు..: సీఎం

### కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు క్లాస్ పీకిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్లు పార్టీని మిగతా 2 లో

# సంపాదకీయం

## లక్ష్మణరేఖ దాటేస్తున్నారా...

దేశానికి రాష్ట్రపతి ఎంత కీలకమో రాష్ట్రాలకు గవర్నర్ పదవి అంతే కీలకం. వీళ్లద్దరూ భారత రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాలు నడుస్తున్నాయో లేదో చూడాలి తప్ప రాజకీయ పార్టీల్లా పాలిటిక్స్ చేస్తే పనిచేయదని క్లారిటీ ఇచ్చింది. గవర్నర్ల విచక్షణాధికారానికి కత్తెర వేసింది. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్న గవర్నర్ల వల్ల అత్యున్నతమైన ఆ ఉన్నత వ్యవస్థకు ఇలాంటి నిబంధనలు విధించాల్సి వచ్చింది. అయితే, ఇకపై ఇలాంటి పరిస్థితిలో మార్పు వస్తుందని అంతా ఆశిస్తున్నారు. గవర్నర్ల నియామకంలో మార్పులు వచ్చినా రాకపోయినా.. ఇప్పుడు, సుప్రీం తీర్పుతో.. గవర్నర్లు దారిలోకి వస్తారనడంలో సందేహం లేదు. ఇక, ఎలాగూ కేంద్రంలో ఉన్న అధికార పార్టీకి కూడా దాదాపు హెచ్చరికలు వెళ్లినట్లే భావించాలి గనుక.. సుప్రీం కోర్టుకు వ్యతిరేకంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా నడుచుకునే సాహసం అయితే చేయరనే అభిప్రాయాలు ఉన్నాయి.ఇండియాలో పాలిటిక్స్ ఎంత పీక్స్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే, పాలనలో మాత్రం స్వార్థపూరిత రాజకీయాలు ఉండకూడదనే ఉద్దేశంతోనే రాజ్‌భవన్‌కు కూడా రాజ్యాంగం అధికారాలు ఇచ్చింది భారత రాజ్యాంగం. ఒకవేళ, ప్రజా ప్రతినిధులు రాజకీయాలు చేస్తున్నా.. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలకు సక్రమమైన సలహాలు ఇవ్వడానికి రాజ్‌భవన్‌లో ఉండే రాష్ట్రపతికి, గవర్నర్లకు విచక్షణాధికారాలు కూడా కట్టబెట్టింది. అయితే, ఇక్కడ కూడా పొలిటికల్ వ్యవహారాలకే పెద్దపీట వేస్తున్న పరిస్థితి. "నా ప్రభుత్వం ఫలానా పని చేసిందని గర్వంగా చెబుతున్నాను" అనాల్సిన గవర్నర్లు ఆ ప్రభుత్వాలతోనే ఫైట్ చేస్తున్నారు.వివాదాస్పద బిల్లులైతే ఒకే గానీ.. పాలనా పరమైన కీలక బిల్లుల్ని కూడా పక్కనపెట్టేస్తోంది రాజ్‌భవన్. కొన్ని సందర్భాల్లో పాలనకు కూడా అడ్డొస్తున్నారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లుల్ని రాజ్‌భవన్‌లోనే తొక్కి పెట్టి, కక్ష్యపూరింతంగా వ్యవహరిస్తున్నారు. గవర్నర్‌లను రాజకీయంగా ఉపయోగించుకునే దుస్థితి ఇప్పటిది కాకపోయినప్పటికీ? ఇటీవల కాలంలో ఇది మరింత దిగజారింది. అందుకే, సుప్రీం కోర్టు ఫైనల్ రూల్ ఇచ్చేసింది. ఇకపై బిల్లులను ఇష్టం వచ్చినట్లు ఆపేస్తామంటే కదరదనీ.. గవర్నర్ల విచక్షణాధికారానికి సుప్రీం కోర్టు కత్తెర వేసింది. ప్రజాస్వామ్యాన్ని దాటి గవర్నర్లకైనా? రాష్ట్రపతికైనా సూపర్ అధికారాలు లేవంటూ కుండబద్దలు కొట్టింది.దశాబ్ధంగా దేశంలోని పలు రాష్ట్రాల గవర్నర్ల తీరుపై సుప్రీం కోర్టుకు ఫిర్యాదులు వెళ్తున్నాయి. అసెంబ్లీలో ఆమోదించి, రాజ్‌భవన్‌కు పంపుతున్న బిల్లులను సంవత్సరాల తరబడి ఆపేస్తున్నారంటూ ఆందోళనలు వచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీ నుండి కేరళ, తమిళనాడు, తెలంగాణా, పశ్చిమ బెంగాల్, పంజాబ్, జార్ఖండ్ వరకు తమ గవర్నర్లపై ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోపణలు గుప్పించాయి. కొందరైతే ఇంకాస్త ముందుకెళ్లి గవర్నర్‌ను తొలగించమని వినతులు కూడా పెట్టారు. ఆయా రాష్ట్రాలు..'తమ గవర్నర్లు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీల కొమ్ముకాస్తున్నారని' చెబితే? 'గవర్నర్ ఎందులోనైనా కలుగచేసుకుంటారు' అనే స్థాయిలో గవర్నర్లు మాట్లాడారు.అయితే, ఈ పరిస్థితి నాన్ బిజెపి ప్రభుత్వం ఉన్న దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ కనిపించింది. కొన్ని రాష్ట్రాల్లో అయితే ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కంటే కేంద్రం నామినేట్ చేసిన గవర్నర్‌దే రూలింగ్ అనే లెవల్‌కు వెళ్లింది. దేశంలోని మాజీ న్యాయమూర్తులు కూడా ఈ ధోరణిని రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. వామపక్ష పార్టీలైతే? గవర్నర్ పదవిని "అసంబద్ధం"గా పేర్కొంటూ రద్దు చేయాలని కూడా డిమాండ్ చేశాయి. ఇక, ఈ యుద్ధానికి ఇప్పుడు ముగింపు వచ్చింది. ఇటీవల, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తీరుపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీమ్ కోర్టుకు వెళ్లగా.. అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. ఏప్రిల్ 11న ఈ తీర్పు కాపీని బహిరంగపరిచింది కోర్టు.తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి వర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ సంచలన తీర్పు ఇచ్చింది. రాష్ట్ర శాసనసభ పంపించిన బిల్లులను ఆమోదించకుండా పక్కన పెట్టే అధికారం గవర్నర్‌కు లేదని తేల్చి చెప్పింది. అలాంటి వీటో అధికారాలు గవర్నర్‌కు ఉండబోవని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌తో కూడిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పును వెలువరించింది. తమిళనాడు అసెంబ్లీ తీర్మానించి రాజ్‌భవన్‌కు పంపించిన 10 బిల్లులకు సంబంధించి 2020 నుండీ గవర్నర్ ఆర్ఎన్ రవి ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఉండటం చట్టవిరుద్ధమని ప్రకటించింది.సాధారణంగా రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్ తన అంగీకారాన్ని తెలియజేయాల్సి ఉంటుంది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఆ బిల్లులు ఉంటేనే గానీ వాటిని పునఃపరిశీలనకు పంపించే అవకాశం దాదాపుగా ఉండదు. అయితే, తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన అనేక బిల్లులను గవర్నర్ రవి ఆమోదించకుండా ఉద్దేశపూరకంగా అడ్డుకుంటున్నారనేది ప్రభుత్వం వాదన. దీన్ని తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాలు చేయగా? రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం, గవర్నర్ తన విధులను నిర్వర్తించడానికి స్పష్టంగా కాలపరిమితి లేదని, ఎలాంటి సమయ పరిమితులు లేనప్పటికీ, తనకు అందిన బిల్లులను ఆమోదించకపోవడం, దీనివల్ల రాష్ట్రంలో చట్టాల రూపకల్పన ప్రక్రియను ఆలస్యం చేయడానికి అంగీకరించినట్టయిందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకోవడానికి గడువును నిర్ధేశిస్తూ.. కోర్టు ఆదేశాలు జారీ చేయడం ఇదే ప్రథమం. 'బిల్లులపై ఎలాంటి చర్యలూ తీసుకోకుండా ఆలస్యం చేయడం ద్వారా రాష్ట్రంలో శాసన నిర్మాణ వ్యవస్థకు గవర్నర్ అవరోధం కలిగించవచ్చన్న అర్థం వచ్చేలా రాజ్యాంగంలోని 200వ అధికరణాన్ని చదువుకోకూడదు' అని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఆర్టికల్ 200ని ఆర్టికల్ 163తో పాటు చదవాలని కోర్టు వెల్లడించింది. దీని ప్రకారం.. క్యాబినెట్ సలహా మేరకు గవర్నర్ చర్య తీసుకోడానికి కట్టుబడి ఉండాలని" పేర్కొంది.నిజానికి, గవర్నర్ స్థాయిలో ఉన్నవారికి కోర్టుల నుండి మొట్టికాయలు పడటం.. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన పదవిలో ఉన్న వ్యక్తిని రాజ్యాంగబద్ధంగా నడుచుకోమని పదేపదే చెప్పాల్సిరావడం ఆ పదవికి, మొత్తంగా రాజ్‌భవన్‌కే అవమానంగా మారుతున్న పరిస్థితి. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలకు, రాష్ట్రాల అధికారాలకు తాము అతీతులమన్న తరహాలో వ్యవహరిస్తున్న గవర్నర్లకు ఈ తీర్పు స్పష్టమైన హెచ్చరికే అనుకోవాలి. కాలపరిమితులను దాటితే గవర్నర్ల నిర్ణయాలు కూడా న్యాయసమీక్ష ముందు నిలవాల్సివస్తుందన్న సూచన చాలా మార్పులను తీసుకొస్తుందనడంలో సందేహం లేదు. ఇది, ఇకపై రాష్ట్ర ప్రభుత్వాలకు, గవర్నర్లకు మధ్య సఖ్యతను కుదురుస్తుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# సీఆర్డీఏ 46 ఆధారిటీ నిర్ణయాలకు....

ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విశాఖ ఐటీ హిల్‌లో 3.5 ఎకరాలు, కాపులుప్పాడలో 56 ఎకరాల కేటాయించేందుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోనుంది. 3 జిల్లాల్లో 199 వ్యవసాయ ఫీడర్ల ఏర్పాటుకు సంబంధించిన డీపీఆర్‌లకు ఆమోదం తెలపనుంది. వివిధ ప్రాంతాల్లో సౌర, పవన, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు 6.35 ఎకరాల భూమి కేటాయించనుంది. కుప్పంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వ భూ మార్పిడికి ఆమోదం... నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు ఏపీఐఐసీకి భూ కేటాయింపులపై మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది.

**నెం.2 స్థానంలో ఉన్నామంటే మనం ఇంకా గట్టిగా కృషి చేయాలని అర్థం: సీఎం చంద్రబాబు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2024-25 ఏడాదికి గాను ఆర్థిక వృద్ధి రేటు పరంగా దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. కూటమి ప్రభుత్వం వచ్చిన కొన్ని నెలల్లోనే రాష్ట్రం అభివృద్ధి పరంగా దూసుకెళుతున్నట్టు ఈ జాతీయ నివేదిక చెబుతోంది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "1990 ప్రాంతంలో నేను మొట్టమొదట ముఖ్యమంత్రిగా వ్యవహరించిన సమయంలో హైదరాబాద్ నగరం రెండో స్థానంలో ఉంది. అప్పుడు బెంగళూరు నెంబర్ వన్ స్థానంలో ఉంది. కానీ ఇవాళ చూస్తే అన్ని రంగాల్లో హైదరాబాద్ నగరం నెంబర్ వన్ అయింది. అదే విధంగా, ఇవాళ మన ముందు ఒక కొత్త సవాలు లేదా కొత్త అవకాశం మన ముందు నిలిచింది. దీన్ని మనం అందిపుచ్చుకుని ముందుకెళ్లాలి. నెంబర్ 2 స్థానంలో ఉన్నామంటే మనం ఇంకా గట్టిగా కృషి చేయాలని అర్థం" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# విజయసాయిరెడ్డికి...

ఐటీ సలహాదారు రాజ్ కసిరెడ్డి కోసం పోలీసులు, సిట్ అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. విచారణకు హాజకావాలని హైకోర్టు చెప్పినా.. ఆదేశాలను లెక్కచేయకుండా కసిరెడ్డి తప్పించుకుని తిరుగుతున్నాడు. ఈ మేరకు హైదరాబాద్‌లో సోమవారం నాడు ఏకకాలంలో 15 చోట్ల సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. రాయదుర్గం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న కసిరెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు చేశారు. అలాగే అతని బంధువులు, స్నేహితులు, ఆత్మీయుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. ఏక్తా హైట్స్, కసిరెడ్డి భార్య డైరెక్టర్‌గా ఉన్న అరేటి ఆస్పత్రి, అలాగే అతని అత్త ఇంట్లోనూ దాడులు నిర్వహించారు. మద్యం కుంభకోణంలో ప్రతి నెలా రూ.60 కోట్ల చొప్పున ఐదేళ్లపాటు దాదాపు రూ.3 వేల కోట్లు వసూలు చేయడంలో కసిరెడ్డి ప్రధాన ప్రాతధారిగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు విచారణ హాజరు కావాలని కోరగా.. ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ చుక్కెదురు కావడంతో తప్పించుకుని తిరుగుతున్నాడు. మరోవైపు అతను దేశం విడిచి పారిపోకుండా అధికారులు లుక్ అవుట్ నోటీసులు సైతం జారీ చేశారు.

# ఉదయ్ కుమార్ రెడ్డికి...

బెయిల్ రద్దు చేయాలని సునీతా రెడ్డి సుప్రీంలో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై సీజేఐ సంజీవ్ ఖన్నా ధర్మాసనం ముందు విచారణ జరిగింది. వివేకా హత్య కేసులో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి పాత్ర ఏమిటని సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు. వివేకా హత్య జరిగిన తరువాత గాయాలు కనపడ కుండా కట్లు కట్టి, గుండెపోటుగా చిత్రీకరించిన వారిలో ఉదయ్ కుమార్ రెడ్డి ఒకరని సునీతా తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో సుప్రీం కోర్టు ఉదయ్ కుమార్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. అవినాశ్ రెడ్డితో పాటు మిగతా వారి బెయిల్ రద్దుకు సంబంధించిన పిటీషన్లతో ఈ పిటీషన్‌ను జతచేయాలని సూచిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం వాయిదా వేసింది. కాగా వైఎస్ వివేకా హత్య కేసు విచారణలో ఏం జరుగుతోందని తెలంగాణ హైకోర్టు సీబీఐని ప్రశ్నించింది. గత 19 నెలలుగా సీబీఐ కోర్టులో విచారణ ఒకే దశలో ఉందని.. ముందుకు కదలడం లేదని వ్యాఖ్యానించింది. 'సీఆర్పీసీ 207 (ప్రాసిక్యూషన్ పత్రాల కాపీలను నిందితులకు అందజేయడం) దశ దాటడానికి ఇంకా ఎన్నేళ్లు పడుతుంది.. సీబీఐ సమర్పించిన హార్డ్‌డిస్క్‌లలోని మొత్తం 13 లక్షల పత్రాలలో దాదాపు 11 లక్షలు తెరవడానికి ఇంకా ఎంత సమయం పడుతుంది' అని అడిగింది. వివేకా హత్య కేసులో నిందితుడైన దస్తగిరికి కడప కోర్టు క్షమాభిక్ష పెడుతూ అప్రూవర్‌గా గుర్తించడాన్ని సవాల్ చేస్తూ.. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్ భాస్కర్‌రెడ్డి, వివేకా పీఏ ఎంవీ కృష్ణారెడ్డి వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. దస్తగిరిని సాక్షిగా గుర్తిస్తూ నాంపల్లి సీబీఐ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిందితులు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. మొత్తం మూడు వ్యాజ్యాలపై న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. వివేకా హత్య కేసు విచారణ సీబీఐ కోర్టులో ఏ దశలో ఉందని ప్రశ్నించారు. సీబీఐ సమర్పించిన 13 లక్షల పత్రాలలో ఇప్పటివరకు దాదాపు 2.30 లక్షలు తెరిచినట్లు న్యాయవాదులు పేర్కొన్నారు. అంటే మిగతా 11 లక్షలు తెరవడానికి ఇంకా ఎన్నేళ్లు పడుతుందని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి నిందితులకు కొత్త హార్డ్‌డిస్కులు ఇచ్చినట్లు సీబీఐ తరఫు న్యాయవాది కాపాటి శ్రీనివాస్ తెలిపారు. ఇక మీ ఇష్టమని న్యాయ మూర్తి అన్నారు. కాగా.. దస్తగిరికి క్షమాభిక్ష పెట్ట డం సరికాదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తెలిపారు. తమ పిటిషన్లపై సీబీఐ కౌంటర్ దాఖలు చేసిందని.. పూర్తి స్థాయి వాదనలకు సమ యం కేటాయించాలని కోరారు. వివేకా కుమార్తె సునీతారెడ్డి తరఫు న్యాయవాది ఎస్.గౌతమ్ వాదనలు వినిపిస్తూ.. దస్తగిరికి కడప కోర్టు ఇచ్చిన క్షమాభిక్ష కేసులో తాము ఇప్పటికే ఇంప్లీడ్ అయ్యామని తెలిపారు. అలాగే సీబీఐ కోర్టు సాక్షిగా గుర్తించిన కేసులోనూ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేస్తామని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఈ నెల 16న (బుధారం) పూర్తి స్థాయి వాదనలు వింటామన్నారు. అలాగే హత్య కేసు విచారణను వేగవంతం చేయాలంటూ సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సీజే ధర్మాసనానికి బదిలీ చేసినట్లు తెలిపారు. తదుపరి విచారణను 16వ తేదీకి వాయిదా వేశారు.

# దమ్ముంటే కాకాణిని...

మాట్లాడుతూ కాకణి తన మీద 17 కేసులు పెట్టించారని అన్నారు. తాను నిర్ధోషినని చెప్పుకునే కాకణి నెల్లూరు నుంచి ఎందుకు పారిపోయారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. తాను కాకణిపై చేస్తున్న విమర్శలకు తనను, తన తల్లిదండ్రులను సైతం అసభ్యంగా తిట్టారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను కాకాని తిట్టించిన వైసిపీ మాజీ ఎమ్మెల్యే భాషా, ఎమ్మెల్సీలను ఇలానే తిట్టిస్తాను బరిస్తారా అని ప్రశ్నించారు. పట్టపగలు అనుమతులు లేకుండా క్వాడ్జిని కాకణి దోచుకున్నారని ఆరోపించారు. రౌడీలు, హిజ్రాలను పంపి తనను బద్నామ్ చేయాలని చూశారని అన్నారు. అలాంటి వ్యక్తిని జిల్లా అధ్యక్షుడిగా పెట్టిన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచించాలని అన్నారు. తప్పుచేసిన కాకణి పోలీసులకు దొరకకుండా పారిపోయి తిరుగుతున్నారని ఆరోపించారు. మీడియా ముందు మాట్లాడే వైసీపీ నేతలు.. కాకణి తప్పు చేయకపోతే పోలీసులకు అప్పగించాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాల్ విసిరారు. కాకణి చేసిన పాపాలకు తానే అనుభవిస్తున్నాడని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. తన మీద కాకణి తప్పుడు కేసులు పెడితే పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు సహకరించానని తెలిపారు. కాకణి లాంటి పనికిమాలిన వ్యక్తులను మంత్రులుగా, జిల్లా అధ్యక్షుడిగా జగన్ చేశారని మండిపడ్డారు. వైఎస్ భారతి గురించి మాట్లాడిన టీడీపీ నాయకులను పార్టీ నుంచి తీసేసిన నేత చంద్రబాబు అని చెప్పారు. వల్లభనేని వంశీ, కాకణి లాంటి నేతలు ఇళ్లల్లో ఆడవాళ్లను తిడితే జగన్ అసెంబ్లీలో నవ్వుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెహుల్ చొక్సీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మోసగాడు, బాంబు బ్లాస్టింగ్ కేసులో ఉన్నా వారిని సైతం పోలీసులు పట్టుకున్నారని.. కానీ కాకణి మాత్రం పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నారంటే అంతా చాణిక్యుడు కాకణి అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సెటైర్లు గుప్పించారు. కాకాణి, వంశీ వంటి నేతలను జగన్ అదుపు చేయలేదని.. అందుకే వైసీపీ 11 సీట్లకు మాత్రమే పరిమితమైందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. 61వేల టన్నుల క్వార్జ్ అక్రమంగా తవ్వేశారని 2003లోనే మైనింగ్ అధికారులు ఫిర్యాదు చేశారని.. అప్పట్లో పోలీసులు పట్టించుకోలేదన్నారు. నేదురుమల్లి, ఆనం బ్రదర్స్‌తో తాను ధీటుగా పోరాడానని గుర్తుచేశారు. ఎన్నడూ లేని విధంగా కాకాణి తనపై 17 అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు. తాను ధీటుగా ఎదుర్కొన్నానని..కాకాణిలా పారిపోలేదని.. పోలీసులకు సహకరించానని తెలిపారు. వైసీపీ నేతలు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చంద్రబాబు రాబోయే వంద సంవత్సరాల గురించి...

లేకుండా చేయడానికి 8 నెలలు పట్టిందని మంత్రి నారాయణ చెప్పారు. మొత్తం 93 పనులు మిగిలిపోయాయని.. వీటిలో రూ. 41,700 కోట్లకు టెండర్లు ఇచ్చామని మంత్రి నారాయణ గుర్తుచేశారు. గ్రావెల్ కోసం చుట్టుపక్కల జిల్లాల్లో ఉన్న మైన్స్‌ను కేటాయించారని తెలిపారు. అనంతవరంలో ఉన్న మైన్స్ సీఆర్డీఏకు ఇచ్చారని అన్నారు. ఇక్కడ 6, 8 మీటర్ల చొప్పున తవ్వేశారని చెప్పారు. ఈ విషయంపై డ్రోన్‌తో సర్వే చేయించి ఈ ప్రాంతాన్ని వాడుకోవడానికి చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ కట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాబోయే వంద సంవత్సరాల గురించి ఆలోచిస్తారని చెప్పారు. ఫ్యూచర్‌లో ఒక మెగా సిటీగా ఈ ప్రాంతం డెవలప్‌మెంట్ కావడానికి భూములు తీసుకోవడం వల్ల రైతులు నష్టపోతారని మంత్రి నారాయణ అన్నారు. ఎయిర్‌పోర్ట్‌కు 5000 ఎకరాలు కావాలంటే 30, 40 వేల ఎకరాలను రైతుల వద్ద తీసుకోవాల్సి ఉంటుందని మంత్రి నారాయణ తెలిపారు. ముందు తీసుకున్న వర్క్‌కు టెండర్లు అయిపోయాయన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాజధాని ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీగా ఉంటే ఉద్యోగాలు పెరుగుతాయని వెల్లడించారు. అమరావతి కోసం రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని గుర్తుచేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో అసెంబ్లీ, హై కోర్ట్, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ డిజైన్ పనులు కూడా జరిగాయని.. కానీ గత జగన్ ప్రభుత్వం రాజధానిని పట్టించుకోలేదని చెప్పారు. మళ్లీ చంద్రబాబు సీఎం అయ్యాక రాజధాని అమరావతి కోసం రీ టెండర్లను పిలిచామని ప్రకటించారు. రాజధానిలో రూ.64 వేల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని తెలిపారు. రాజధానికి గ్రావెల్ కావాలని... మైన్స్ సీఆర్డీఏకు 851 ఎకరాలను ప్రభుత్వం ఇచ్చిందని చెప్పారు. రోడ్ల నిర్మాణం కోసం గ్రావెల్ మెటల్ కావాలని అన్నారు. మైన్స్ శాఖ సంబంధిత అధికారులతో చర్చించి ఓ నిర్ణయం తీసుకుందన్నారు. గతంలో ఇక్కడ మైన్స్ తవ్వడం వల్ల ఇబ్బందులు వచ్చాయని మంత్రి నారాయణ వెల్లడించారు.

## బోయింగ్ విమానాలను...




చైనా పేర్కొన్నది. దీంతో ప్రతీకారంగా అమెరికా వస్తువులపై 125 శాతం సుంకాన్ని వసూల్ చేసేందుకు నిర్ణయించింది. అమెరికా కంపెనీ నుంచి విమాన పరికరాలు, విడిభాగాల కొనుగోలును నిలిపివేయాలని ఎయిర్‌లైన్స్ సంస్థలకు చైనా ఆదేశాలు జారీ చేసింది. దిగుమతి వస్తువులపై సుంకాలు పెరగడం వల్ల.. విమాన పరికాల ధర మరింత పెరిగినట్లు చైనా భావిస్తున్నది.

## సీఎం నితీష్ కుమార్ హైజాక్...

పెరిగిపోయాయని ఆయన ఆరోపించారు. ఇవాళ్టి సమావేశంలో సానుకూల చర్చలు జరిగాయని తేజస్వి చెప్పారు. ప్రజా సమస్యలను బేస్ చేసుకునే తాము ఎన్నికల్లో తలపడుతామని అన్నారు. ప్రభుత్వ లోపాలను ప్రజలకు అర్థమయ్యేలా ఎత్తిచూపడం ప్రతిపక్షాల బాధ్యత అని తెలిపారు. ప్రతిపక్ష కూటమి తరఫున సీఎం అభ్యర్థి ఎవరనే ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. అందరం ఏకగ్రీవంగా సీఎం అభ్యర్థిని ఎన్నుకుంటామని చెప్పారు. అదేవిధంగా ఈ ఎన్నికల్లో ఎన్డీఏ ఎట్టి పరిస్థితుల్లో గెలువబోదని, తేజస్వి జోస్యం చెప్పారు. వచ్చే బీహార్ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా ఎన్డీఏ కూటమిని ఓడిస్తామని కాంగ్రెస్ పార్టీ బీహార్ అధ్యక్షుడు రాజేష్ కుమార్ అన్నారు.

# వీకెండ్ రాజకీయాలు...

కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు క్లాస్ పీకారు. మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. హైదరాబాద్ శివారు శంషాబాద్ నోవాటెల్‌లో కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు.

# నేడు తెలుగు నాటకరంగ దినోత్సవం

## -సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి

హైదరాబాద్ : తెలుగు నాటకరం గ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 16న నిర్వహిస్తారు. ఆధునిక తెలుగు నాటకరంగంలో తొలి నాటకకర్త, తొలి దర్శకుడు, తొలి ప్రదర్శనకారుడైన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని 2007లో తెలుగు నాటకరంగ దినోత్సవంగా నిర్ణయించడం జరిగింది. నాటక ప్రదర్శనతోపాటు నాటకానికి సంబంధించిన అనేక అంశాలపై సదస్సులు జరగాలని, నాటక కళాకారుల జయంతులను వర్ధంతులను నిర్వహించడం ద్వారా ప్రజల్లో నాటక కళ పట్ల ఉత్సాహం, విలువలు పెరుగుతాయని, వీటన్నింటిని సమతుల్యం చేసేలా ఉండేందుకు నాటకరంగ దినోత్సవాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలుగు నాటక కళాకారులు భావించారు. అయితే, ఏ రోజును నాటకరంగం దినోత్సవంగా చేయాలన్న అంశంపై అనేక చర్చలు జరిగాయి. అనేకమంది అనేక పేర్లూ, తేదీలు సూచించారు. దీనికి 2000వ సంవత్స రంలో బీజం పడింది. 2000వ సంవత్సరంలో కొంతమంది యువనాటక కళకారులతో కలిసి డా. పెద్ది రామారావు ఆధ్వర్యంలో యవనిక త్రైమాసిక నాటకరంగ పత్రిక ప్రారంభమయింది. నాలుగేళ్ళపాటు నడిచిన ఈ పత్రికలో ప్రపంచ, భారతీయ, తెలుగు నాటకరంగాలకు సంబంధించి నాటక ముఖ్యులు, ఔత్సాహికులు రాసిన అనేక వ్యాసాలను యవనిక ప్రచురించడంతోపాటు నాటకరంగ కార్యక్రమాలు, నాటకోత్సవాలను కూడా నిర్వహించింది. నాటకరంగాన్ని మరింత పటిష్టపరచడంకోసం ఇతర దేశాల, రాష్ట్రాల నాటకరంగానికి ఉన్నట్లుగా తెలుగు నాటకరంగానికి కూడా ఒక దినోత్సవం ఉంటే బాగుంటుందని భావించి, "ఏప్రిల్ 16 తెలుగు నాటక దినోత్సవం" శీర్షికతో 2000 ఏప్రిల్-జూన్ ప్రత్యేక యవనిక సంచికను ప్రచురించింది. యవనిక ఆలోచనకు "ఆంధ్రప్రదేశ్ రంగస్థల కళాకారుల ఐక్య వేదిక" సహకారం తోడైంది. తెలుగు నాటక కళాకారులంతా నాటకరంగ దినోత్సవ ఏర్పాటుపై ఏకాభిప్రాయానికి వచ్చారు. 19వ శతాబ్దంలో అనువాద నాటకాలకు అధిక ప్రాధాన్యమున్న సమయంలో ప్రదర్శనలను దృష్టితో ఉంచుకొని కందుకూరి వ్యవహార ధర్మబోధిని అనే నాటకం రాసి, షేక్స్పియర్ రాసిన కామెడీ ఆఫ్ ఎర్రర్స్ అనే అంగ్ల నాటకాన్ని చమత్కార రత్నావళి పేరుతో 1880లో అనువదించి తన విద్యార్థుల చేత ప్రదర్శిపంచేశాడు. అంతేకాకుండా తెలుగు నాటకరంగంలో తొలి నాటక సమాజాన్ని కూడా వీరేశలింగమే స్థాపించాడు. ఆధునిక తెలుగు నాటకరంగానికి విశిష్ట సేవలను అందించిన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని నాటక సంస్థలు 2001 నుండి తెలుగు




నాటకరంగ దినోత్సవంగా జరుపాయి. ఈ క్రమంలో డా. కె.వి. రమణాచారి ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళగా, కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని తెలుగు నాటకరంగ దినోత్సవంగా ప్రకటిస్తూ 2007 మార్చి నెలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ. విడుదలచేసింది. 2007, ఏప్రిల్ 16న తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా తెలుగు నాటకరంగ దినోత్సవం జరుపబడింది. వివిధ సంస్థల ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవం సందర్భంగా అనేక ప్రాంతాల్లో నాటక ప్రదర్శనలు, సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తారు. తెలుగు నాటకరంగంలో విశేష కృషి చేసిన నాటక కళాకారులకు సన్మానాలు, సత్కారాలు, పురస్కారాలు, బిరుదులు అందజేస్తారు.

# తెలంగాణలో మరో...



వరకు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందని.. దిగువ ట్రోపో ఆవరణంలో ఆంధ్రప్రదేశ్, యానంలో ఈశాన్య, ఆగ్నేయ గాలులు వీస్తున్నాయని తెలిపింది. నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకొని తమిళనాడు మీదుగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిందని చెప్పింది. ఈ క్రమంలో రాష్ట్రంలో మూడునాలుగు రోజులు వానలు కొనసాగే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. బుధవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని చెప్పింది. 17న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

## ఘనంగా రాము గుప్తా జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 15: శ్రీకాళహస్తి ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి రాము గుప్తా జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఘనం గా జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్య క్రమంలో సీనియర్ సభ్యులైన ఆనంద్ గుప్తా,అమరా జనార్దన్ రావు, మధు సూదన్ రావు, కొండేటి గోపాల్, కార్తీక్ రెడ్డి, చరణ్,ప్రకాష్,శ్రీనివాసులు,నెహ్రూ,నరేష్, చక్రపాణి,సూర్య,బద్రి నారాయణ,శివ, జ్ఞాన సాయి,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ......

## 77 జయంతి వేడుకలు



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 15: శ్రీకాళహస్తి మండలం పల్లంపేట గ్రామం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు దివంగత మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి 77 జయంతి వేడుకలు తెలుగు దేశం



పార్టీ సీనియర్ నాయకులు రాంబాబు వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప రాంబాబు ఆహ్వానం మేరకు విచ్చేశారు. ముందుగా తెలుగు దేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి అనంతరం పేదలకు మాంసా హారంతో కూడిన బిర్యాని పంపిణీ చేశారు.

## మదర్ తెరిసా విద్యా సంస్థల.....

## విద్యార్థి ప్రభంజనం ఎం పవన్ కుమార్




గంగవరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్ ఏప్రిల్ 15: గంగవరం మండలం మారేడుపల్లి గంగవరం మండలం చెందిన మదర్ తెరిసా విద్యాసంస్థలో చదువుతున్న గంగవరం మండలం మారెడ్డి పల్లికి చెందిన రవికుమార్ కుమారుడు ఎం పవన్ కుమార్ ద్యార్థి470/465 మార్కులు రావడంతో కాలేజీ యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

## పిడుగు దెబ్బకి రెండు ఆవులు మృతి.



గంగవరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 15: గంగవరం మండలం జె ఆర్ కొత్తపల్లిగ్రామం లో కురిసిన భారీ వర్షానికి పిడుగులు పడ్డాయి, ఆ సమయంలో జె ఆర్ కొత్తపల్లి గ్రామంలో రైతు ఓబులప్పకు చెందిన రెండు పాడిఆవులు పిడుగు పడంతో అక్కడి కక్కడే మృతి చెందాయని అనిల్ తెలిపా డు హస్బెండరీ మరియు రెవెన్యూ అధికా రులకు సమాచారం అందించామన్నారు. రెండు ఆవులు కలిపి సుమారు లక్ష యాభై వేలు మతింపు చేస్తుందని బాధితులు వాపోయాడు పాడియావులు మృతి చెందడంతో మేము జీవిస్తున్న జీవనాధారం కోల్పోయామని విలపించారు మాకు ప్రభుత్వ అధికారులు సహాయం చేయాలని బాధితులు కోరారు.

### ఎస్ఆర్ పురం మండలంలో ......

# అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**గత 30 సంవత్సరాలుగా ఆ గ్రామానికి రోడ్డు మార్గం సక్రమంగా లేకపోవడంతో 108 సేవలు కూడా ఆ గ్రామానికి రావు**

**ఆ గ్రామంలో చదువుకోవాలన్న విద్యార్థులు ఆ మార్గంలో నానా అవస్థ పడుతూ పాఠశాలకు కళాశాలలకు వెళ్లేవారు**

**ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సహకారంతో 75 లక్షలతో బీటీ రోడ్డు వేయడంతో గ్రామస్తులకు నూతన ఉత్సాహం వచ్చింది**

ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 15: ఎస్ఆర్ పురం మండలం జంగాలపల్లి గ్రామం నుంచి 52 కనికాపురం గ్రామానికి రోడ్డు మార్గం గుంతల మాయంగా అధ్వానంగా దుస్థితిలో ఉండేది ఈ గ్రామానికి గత 30 సంవత్సరాలుగా ఆ గ్రామంలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు 108 వాహనం కూడా వెళ్లడానికి ఆ రోడ్డు మార్గం అంత అద్వానంగా ఉండడంతో 108 వాహనాలు వచ్చేవి కావు.. ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే నడుచుకుంటూ పీల్లారి కుప్పం క్రాస్ రోడ్ కి అతి కష్టం మీద వచ్చేవారు అలాగే ఆ గ్రామంలో విద్యార్థులు చదువుకోవాలన్న పాఠశాలకు వెళ్లాలన్న కళాశాలలకు వెళ్లాలన్న నాన్న అవస్థ పడుతూ వెళ్లేవారు అలాగే రైతులు కూడా చాలా ఇబ్బందులు పడుతూ ఉండేవారు గతంలో ఎన్నో ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన ఆ గ్రామం వైపు కన్నెత్తి చూసే ప్రజాప్రతినిధులు కరువయ్యారు... ఆ గ్రామంలో గ్రామస్తులు టిడిపి మండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ దృష్టికి వారి గ్రామ పరిస్థితి చెప్పడంతో వెంటనే స్పందించి 75 లక్షలతో తారు రోడ్డు (బిటి రోడ్డు) మంజూరు చేసి జంగాలపల్లి నుంచి 52 కనీకాపురం గ్రామానికి బీటీ రోడ్డు వేగవంతంగా పనులు చేయడంతో బీటీ రోడ్డు పూర్తయింది ఆ బీటీ రోడ్డు పూర్తవడంతో ఇటు జంగాలపల్లి గ్రామస్తులు ఆటో 52 కనికాపురం గ్రామస్తులు ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మా గ్రామానికి అసాధ్యంగా ఉన్న రహదారిని సుసాధ్యం చేసినందుకు కృతజ్ఞతలు. మా గ్రామస్తులు అందరూ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. ఆయన సేవలను జీవితాంతం



గుర్తుపెట్టుకుంటామని జంగాలపల్లి 52 కనికాపురం గ్రామస్తులు తెలిపారు. ఈ బీటీ రోడ్డు బుధవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ప్రారంభించనున్నారు.

### జాబ్ మేళాకు విశేష స్పందన ....

# జాబ్ మేళాలో పాల్గొన్న యువతీ ,యువకులు

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 15: శ్రీకాళహస్తి మంగళవారం దివంగత మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి జయంతి సందర్భంగా స్కిల్ డెవల ప్మెంట్ వారి ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా. జాబ్ మేళా నిర్వహించుటకు దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేసిన శ్రీకాళహస్తి శాసనస భ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి . మంగళవారం ఉదయం జాబ్ మేళా ను తిరుపతి జిల్లా కలెక్టర్ , రాష్ట్ర యాదవ్ సంఘ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి .బెంగళూరుకు,చెన్నై, హైదరాబాద్, శ్రీసిటీ,ఐటి, నాన్ ఐటి కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూ నిర్వహిం చరు. వివిధ కంపెనీల ప్రతినిధులతో పాటు తాను దగ్గరుండి కంపెనీ ప్రతినిధులతో చర్చించి నైపుణ్యాన్ని బట్టి ఉద్యోగాలు ఇస్తూ అలాగే నైపుణ్యం తక్కువ ఉన్న వాళ్లకి శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించ వలసిందిగా కోరారు. ఈ మెగా జాబ్ మేళా లో దాదాపు 2000 మంది నిరుద్యోగులు జాబ్ మేళాలకు హాజరయ్యారు దాదాపు 1000 మందికి ఉద్యోగాలకు ఎంపికవ్వడం జరిగింది. జిల్లా ఎస్పీ కలిసి ఉద్యోగ నియా మక పత్రాలు అందించిన శ్రీకాళహస్తి శాస నసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. ఈ సంద ర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు మా నాన్న 77వ జయంతి సంద ర్భంగా ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళా నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది ఇంత మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా ఇన్ని కంపెనీలు శ్రీకాళహస్తి నియోజకవర్గం లో స్థాపించడం



బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి కృషి అని తెలియజేసారు, మా తండ్రి జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం జాబ్ మేళా నిర్వహిస్తానని తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల.శ్రీకాళహస్తి నియోజక వర్గం లో నిరుద్యోగులు లేకుండా చేయడ మే నా ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతి వేడుకలు






శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 15:శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంగళవారం బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి జయంతి సందర్భంగా పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడు కలలో పాల్గొన్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి.బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి అనం తరం కేక్ కట్ చేసి గోపాలకృష్ణారెడ్డి, నడి చిన అభిమానులకు కేక్ తినిపించిన ఎమ్మెల్యే బొజ్జల గోపాల కృష్ణారెడ్డి స్మరించుకుని వారు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని గుర్తుచేసుకున్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు. అనంతరం ఉచిత ఐ క్యాంపు ను ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మసీదులలో బాల్యవివాహాలను అరికట్టండి

## తహసిల్దార్ ను కోరిన ప్రభుత్వ ఖాజీ కె.ఎస్.నవాజుద్దీన్

పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 15: అన్నమయ్య జిల్లా పీలేరు మండల పరిధిలోని మసీదులలో జరుగుతున్న బాల్య వివాహాలను అరికట్టాలని పీలేరు తహసిల్దారు భీమేశ్వర రావును ప్రభుత్వ మైనారిటీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి ఖాజీ గా విధులు నిర్వహిస్తున్న కె.ఎస్. నవాజుద్దీన్ కోరారు. ఈ సందర్భంగా తాహసిల్దారు కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో పీలేరు మండలంలోని మసీదులలో నిర్వాహకులు వివాహాలు చట్ట వ్యతిరేకంగా నిర్వహిస్తున్నారని అన్నారు. వివాహాలు జరిపించడంవల వారి కుటుంబాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుందని అభిప్రాయ ఇష్టారాజ్యంగా వధూవరుల నుండి రస బాల్యవివాహాలను అరికట్టాల్సిన ఐసిడిఎస్ శాఖ వారు కూడా మసీదుల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై తగిన ఆదేశాలను తమ సిబ్బంది ద్వారా మసీదు నిర్వాహకులకు తెలియజేస్తామని తహసిల్దారు సానుకూలంగా స్పందించారు. అనంతరం ప్రభుత్వ ఖాజీ కె ఎస్ నవాజుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులతో మైనారిటీస్



వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి నియమించబడిన ఖాజీ ల ద్వారా ముస్లింలు అధికారికంగా వివాహాలు జరిపించుకోవచ్చునని అన్నారు. ముస్లిం కుటుంబాల వారు వివాహాలు జరిపించుకోవడానికి తమను సంప్రదించాలని కోరారు. ఎవరైనా మసీదులలో ధర్మకర్తగా ఉండి వివాహాలు జరిపిస్తున్నట్లు తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

### శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో.....

## ప్రత్యేక పూజలు



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 15: వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి దానిలో భాగంగా బుధవారం రోజు ఉభయ దాతలు లేట్ శ్రీయస్ గురుస్వామి రెడ్డి గారి కుమారులు ధర్మకర్త రాంప్రసాద్ కృష్ణ ప్రసాద్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు భక్తులు కార్యనిర్వాహకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### తెలుగు దేశం పార్టీ సభ్యత్వనమోదు......

## కార్డుల పంపిణీ కార్యక్రమం



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 15: వెదురుకుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయతీ లో తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోద కార్డులను లాంఛనంగా రెడ్డిపల్లి గ్రామంలో బూత్ కమిటీ కన్వీనర్ చిరంజీవి నాయుడు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్డులు ఇస్తున్న తెలుగుదేశ పార్టీ నాయకులు రావిళ్ళ దేవరాజు నాయుడు, బి ఎం రవి,మనోహర్ నాయుడు,సి రాజు గోపాల్,మొగిలయ్య,లోకనాథరెడ్డి,చంగల్ రాయల్ నాయుడు,బొమ్మసముద్రం బాలాజీ,కే.గిరి,మురళి మరియు రెడ్డిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఇంటర్ ఫలితాలలో మెరిసిన......

## కెజిబివి ఆణిముత్యాలు

**వందశాతం ఫలితాలతో విజయ దుందుభి మోగించిన విద్యార్థినిలు**

**కార్పొరేట్ కళాశాలల స్థాయిని మించి ఫలితాలను సాధించిన బాలికలు**

**కేజీబీవీ విద్యార్థులను ఆధ్యాపక సిబ్బందిని అభినందించిన ఎంఈఓ లు**

శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 15: శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండల పరిధిలోని కడపల్లి వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ విద్యార్థినులు ఉత్తమ ఫలితాలతో విజయ దుందుభి మోగించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఆ కళాశాలకు చెందిన 34 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరై 34 మంది 100% ఉత్తీర్ణతతో పాసయ్యారు. వీరిలో 1000 మార్కులకు గాను బి.మాధవి 960, సంధ్యారాణి 940, గీతాంజలి 934 మార్కులు సాధించారు. కాగా ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో 39 మంది పరీక్షలకు హాజరు కాగా 38 మంది పాసయ్యారు. 97% ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 500 మార్కులకు గాను ఎల్. ఎస్. దీప 481, టి.ఆర్తి 480, వి. జీవిత 478,వి. శిరీష 478, మార్కులు సాధించారు. శాంతిపురం మండల పరిధిలో ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన కేజీబీవీ అధ్యాపక బృందానికి విద్యార్థులు శుభాభినందనలు అందజేస్తూ ఎంఈఓ %×% ఎంఎస్ చంద్రశేఖర్, ఎంఈఓ %××%తీగల వెంకటయ్యలు వారిని సంబంధించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ డీలర్ షిప్ ల ఏకపక్ష రద్దు చెల్లదు- హైకోర్టు కీలక తీర్పు

విజయవాడ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 15: రేషన్ షాప్ డీలర్ షిప్ లను ఏకపక్షంగా రద్దు చేయడానికి వీలు లేదని హైకోర్టు స్పష్టం చేసింది. డీలర్ షిప్ ల రద్దు వల్ల డీలర్ల ప్రతికూల ప్రభావాలను ఎదుర్కొం టున్నారని హెచ్చరించింది.ఆరోపణలు వస్తే తగిన విచారణ చేశాకే రద్దు విషయంలో నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ప్రభుత్వ ఉద్యోగిపై ఆరోపణలు వస్తే ఏ విధమైన విచారణ చేస్తారో, డీలర్‌షిప్‌లపై ఆరోపణల విషయంలో కూడా విచారణ జరగాలంది. డీలర్ల వాదనలు వినాలని, డీలర్‌తో పాటు ఒకవేళ సాక్షులు ఉంటే వారి వాంగ్మూలాలను కూడా నమోదు చేయాలని చెప్పింది. కార్డుదారులు లేదా ఇతరులు ఫిర్యాదు చేస్తే డీలర్ సమక్షంలో విచారణ చేయాలంది.ఆ వ్యక్తులకు క్రాస్ ఎగ్జామినేషన్ చేసే అవకాశం కూడా ఇవ్వా లంది. చర్యలు తీసుకునేముందు కారణా లు పేర్కొనాలంది. విచారణ జరప కుండా తహశీల్దార్ ఇచ్చిన నివేదిక ఆధారం గా డీలర్షిప్ రద్దు చేస్తూ ఆర్డిఓ ఉత్తర్వు లు జారీ చేయడాన్ని ఆక్షేపించింది. తహశీల్దార్ తయారు చేసిన నివేదికను డీలరుకు అంద జేయలేదని తప్పుపట్టింది. ఆర్డిఓ ఉత్త ర్వులు సహజ న్యాయ సూత్రాలకు విరు ద్ధంగా పేర్కొంటూ వాటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. చిత్తూరు జిల్లా,మదనప ల్లిలో ఎం అరుణ కు చెందిన చౌకధరదుకా ణం డీలర్షిప్‌ను మదనపల్లి ఆర్డిఓ 2009 ఫిబ్రవరి 18న రద్దు చేశారు. దీనిని జాయిం ట్ కలెక్టర్ 2009 ఫిబ్రవరి 20న, జిల్లా కలెక్టర్ 2013 ఫిబ్రవరి 10న సమర్థిస్తూ ఉత్తర్వులిచ్చారు. అదే ఏడాది అరుణ వాటిని హైకోర్టులో సవాల్ చేస్తే సింగిల్ జడ్జి డిస్మిస్ చేస్తూ.. 2024 జులై 16న తీర్పు చెప్పారు.ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆమె దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను అనుమనితిస్తూ ద్విసభ్య ధర్మాసనం పైవిధంగా తీర్పు వెలువరించింది.





# మిమ్మల్ని చూస్తే భయమేస్తుంది!

సోషల్‌మీడియా ట్రోలర్స్‌పై అగ్ర కథానాయిక త్రిష ఆగ్రహం వ్యక్తం చేసింది. వారిది విషపూరిత మనస్తత్వమని, అలాంటి వారు రాత్రిళ్లు ప్రశాంతంగా ఎలా నిద్రపోగలుగుతారని ప్రశ్నించింది. 'పనీపాట లేకుండా ఖాళీగా ఉంటూ పిచ్చి పోస్ట్‌లతో కాలక్షేపం చేయడమేనా మీ పని? నిజంగా మిమ్మల్ని చూస్తే భయమేస్తుంది. అలాగే మీతో పాటు ఉండే సన్నిహితులు, స్నేహితుల విషయంలో బాధగా అనిపిస్తున్నది. పిరికివారు, మానసిక స్థితి సరిగ్గా లేని వారు మాత్రమే అకారణంగా విద్వేషాన్ని ప్రదర్శిస్తారు. మీ అందరికి మంచి బుద్ధిని ప్రసాదించాలని ఆ దేవున్ని కోరుకుంటున్నా' అని త్రిష ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. గతంలో కూడా సోషల్‌మీడియా తప్పుడు వార్తలపై త్రిష అసహనం వ్యక్తం చేసింది. అజిత్‌తో కలిసి త్రిష నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమాలో త్రిష పర్‌ఫార్మెన్స్‌పై కొందరు ట్రోల్స్ చేశారు. తమిళ అమ్మాయి అయివుండి వేరే వాళ్లతో డబ్బింగ్ చెప్పించడం ఏమాత్రం బాగోలేదని విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలో ట్రోలర్స్‌ను ఉద్దేశించి త్రిష తాజా పోస్ట్ పెట్టిందని అంటున్నారు.

## అవకాశాల కోసం చెప్పులు అరిగేలా తిరిగిన డీజే టిల్లు తండ్రి ..

## ఆయన అన్ని ఇబ్బందులు పడ్డారా..!

డీజే టిల్లు చిత్రంలో హీరో తండ్రిగా నటించిన మురళీ ధర్ గౌడ్ మనందరికి సుపరిచితమే. ఇటీవలి కాలంలో ఆయన చాలా చిత్రాలలో నటిస్తూ ప్రేక్షకుల మనసు గెలుచుకుంటున్నాడు. అయితే ఆయన జీవితంలో ఎదుర్కొన్న కష్టాలు, సినిమా రంగంలో ఏ విధంగా అవకాశం వచ్చింది వంటి విషయాల గురించి చెప్పి ఆశ్చర్యపరిచాడు. ముందు ఆయన కరీంనగర్ జిల్లాలోని ఆఫీసులో అకౌంటెంట్‌గా పని చేసేవారట. రిటైర్‌మెంట్ తర్వాత నటనపై ఆసక్తితో సినిమా ఆఫీసుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగాడట. ఎంత బతిమిలాడిన అప్పుడు ఎవరు పట్టించుకోలేదు. చిన్నప్పటి నుండి నేను కఠిక పేదరికం అనుభవించాను అని అన్నాడు. తమ తల్లిదండ్రులకి మేము ఐదుగురు సంతానం కాగా, చిన్నప్పుడు వేసుకోవడానికి బట్టలు కూడా సరిగా ఉండేవి కావు. చెప్పులు లేవు. తినడానికి సరైన తిండి ఉండేది కాదు. బగారా ఎప్పుడో తినేవాళ్లం. ఉడికించిన కోడిగుడ్డు ముగ్గురం తినేవాళ్లం. అలా పెరిగిన నేను పెద్దయ్యాక కోట్లు సంపాదించాలని డిసైడ్ అయ్యాను. అయితే సినిమాలలోకి రావాలని అనుకున్నప్పుడు అవకాశాలు ఇవ్వకపోయిన నిరాశ చెందకుండా రోజూ షూటింగ్స్ జరిగే ప్రాంతానికి వెళ్లి అసలు సినిమా ఎలా తీస్తారు. ఆర్టిస్టులు ఎలా నటిస్తున్నారు అని పరిశీలించేవాడిని. ముందు ఛాన్స్ కోసం బ్యాక్‌గ్రౌండ్ ఆర్టిస్ట్‌గా వెళ్లాను. అలా మూడు సినిమాలు చేసిన గుర్తింపు రాలేదు. అయితే కృష్ణం రాజు డైలాగులు బట్టికొట్టి ఆడిషన్స్‌కి వెళ్లిన ప్రతిచోట అది చెప్పేవారంట. అలా కొన్ని వందల ఆడిషన్స్ ఇచ్చిన తర్వాత డీజీ టిల్లు సినిమాలో అవకాశం వచ్చిందని చెప్పారు మురళీధర్ గౌడ్. డీజీటిల్లు సినిమా అనంతరం అతనికి మంచి పేరు వచ్చింది. అవకాశాలు తలుపు తట్టాయి. ఇటీవల వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం, మ్యాడ్ స్క్వేర్ వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించారు. తను నటించిన అన్ని సినిమాలు దాదాపు సక్సెస్ అవుండడం తన అదృష్టం అంటుంటాడు మురళీధర్. చాలా మంది ఇతరులను చూసి ఈర్ష పడుతుంటారని అలా చేస్తే వారు పైకి రారని చెప్పుకొచ్చారు. నేను ఎప్పుడు మూలాలని మరిచిపోను. ఇప్పటికీ తాను కర్మఫలాన్ని నమ్ముతుంటానని చెప్పారు. కసితో కష్టపడే ప్రతి వ్యక్తినీ అదృష్టం ఏదో ఒకరూపంలో తలుపు తడుతుందని కూడా మురళీధర్ గౌడ్ చెప్పుకొచ్చారు.



# మిమ్మల్ని చూస్తే భయమేస్తుంది!

సోషల్‌మీడియా ట్రోలర్స్‌పై అగ్ర కథానాయిక త్రిష ఆగ్రహం వ్యక్తం చేసింది. వారిది విషపూరిత మనస్తత్వమని, అలాంటి వారు రాత్రిళ్లు ప్రశాంతంగా ఎలా నిద్రపోగలుగుతారని ప్రశ్నించింది. 'పనీపాట లేకుండా ఖాళీగా ఉంటూ పిచ్చి పోస్ట్‌లతో కాలక్షేపం చేయడమేనా మీ పని? నిజంగా మిమ్మల్ని చూస్తే భయమేస్తుంది. అలాగే మీతో పాటు ఉండే సన్నిహితులు, స్నేహితుల విషయంలో బాధగా అనిపిస్తున్నది. పిరికివారు, మానసిక స్థితి సరిగ్గా లేని వారు మాత్రమే అకారణంగా విద్వేషాన్ని ప్రదర్శిస్తారు. మీ అందరికి మంచి బుద్ధిని ప్రసాదించాలని ఆ దేవున్ని కోరుకుంటున్నా' అని త్రిష ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. గతంలో కూడా సోషల్‌మీడియా తప్పుడు వార్తలపై త్రిష అసహనం వ్యక్తం చేసింది. అజిత్‌తో కలిసి త్రిష నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమాలో త్రిష పర్‌ఫార్మెన్స్‌పై కొందరు ట్రోల్స్ చేశారు. తమిళ అమ్మాయి అయివుండి వేరే వాళ్లతో డబ్బింగ్ చెప్పించడం ఏమాత్రం బాగోలేదని విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలో ట్రోలర్స్‌ను ఉద్దేశించి త్రిష తాజా పోస్ట్ పెట్టిందని అంటున్నారు.



# కేన్స్ చిత్రోత్సవంలో 'హోమ్ బౌండ్'







ఇషాన్ ఖట్టర్, జాన్వీకపూర్ కీలక పాత్రల్లో నటించిన 'హోమ్ బౌండ్' చిత్రం ప్రతిష్టాత్మక కేన్స్ అంతర్జాతీయ చిత్రోత్సవంలో ప్రదర్శితం కానుంది. 'అన్ సర్టెన్ రిగార్డ్' కేటగిరిలో ఈ సినిమాను స్క్రీనింగ్ చేయబోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా కళాత్మక విలువలతో రూపొందించిన చిత్రాలను ఈ విభాగంలో ప్రదర్శిస్తారు. హైదరాబాద్‌కు చెందిన నీరజ్ ఘైవాన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఆయన తొలిచిత్రం 'మసాన్' (2015) సైతం కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శనకు ఎంపిక కావడం విశేషం. మే 13 నుంచి 24 వరకు ఫ్రాన్స్ వేదికగా జరగనున్న 78వ కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో 'హోమ్ బౌండ్' చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. తన సినిమా కేన్స్‌కు ఎంపిక కావడం పట్ల జాన్వీకపూర్ ఇన్‌స్టా వేదికగా ఆనందం వ్యక్తం చేసింది. భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచానికి తెలియజెప్పిన క్షణాలివని, ఇది తన బృందం మొత్తానికి దక్కిన గౌరవమని వ్యాఖ్యానించింది. భారతీయ కథల గొప్పదనాన్ని ప్రపంచం గుర్తిస్తున్నదని చిత్ర నిర్మాతల్లో ఒకరైన కరణ్‌జోహార్ అన్నారు.

# అక్కకి ప్రియమైన తమ్ముడిని..

# విజయశాంతి కాళ్లకి మొక్కిన హీరో

టాలీవుడ్ స్టార్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా రూపొందుతున్న చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ఇందులో విజయశాంతి కీలక పాత్ర పోషిస్తుంది. సరిలేరు నీకెవ్వరు చిత్రం తర్వాత విజయశాంతి నటిస్తున్న ఈ మూవీపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం ఏప్రిల్ 18న మూవీ ప్రేక్షకుల ముందుకు రానుండగా.. చిత్ర బృందం మూవీ ప్రమోషన్లలో బిజీగా ఉంది. ఇందులో భాగంగా 'ముచ్చటగా బంధాలే' అంటూ సాగే లిరికల్ వీడియోను చిత్ర బృందం రిలీజ్ చేసింది. అయితే ఇందుకు సంబంధించిన ఈవెంట్‌లో పాల్గొన్న విజయశాంతి చిత్ర బృందాన్ని పరిచయం చేశారు. ఇక ఈ సినిమాలో సీనియర్ నటుడు బబ్లూ పృథ్వీరాజ్ కీలక పాత్ర పోషించారు. పెళ్లి సినిమాతో మంచి పాపులారిటీ తెచ్చుకున్న పృథ్వీరాజ్ ఆ తర్వాత పలు సినిమాలలో హీరోగా కూడా చేశాడు. అయితే ఎందుకో కొంత గ్యాప్ ఇచ్చిన పృథ్వీ ఇటీవల క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా పలు సినిమాలు చేస్తున్నాడు. ఈ మధ్య కాలంలో విడుదలైన చాలా సినిమాలలో పృథ్వీ కీలక పాత్రలలో కనిపించి మెప్పించాడు. ఇప్పుడు అర్జున్ సన్నాఫ్ వైజయంతిలో కూడా పృథ్వీ ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్టుగా తెలుస్తుంది. అయింది. అయితే చిత్ర బృందానికి సంబంధించి అందరిని ఒక్కొక్కరిగా పిలిచి పరిచయం చేస్తుండగా, బబ్లూ పృథ్వీరాజ్‌ను కూడా పిలిచి విజయశాంతి మాట్లాడారు. ఆ సమయంలో పృథ్వీ విజయశాంతి కాళ్లకు నమస్కరించారు. 'మీరు నా చిన్న తమ్ముడు' అని విజయశాంతి అనగా.. 'నేను ఈ అక్కకు ప్రియమైన తమ్ముడిని' అంటూ పృథ్వీ చెప్పారు. . దీంతో ఆడియన్స్ ఈలలు, కేకలతో హోరెత్తించారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. 1999లో శరత్ కుమార్, విజయశాంతి కీలక పాత్రల్లో రూపొందిన 'రాజస్థాన్' సినిమాలో పృథ్వీ నటించారు. ఆ తర్వాత 'వైజయంతి' సినిమాలో విజయశాంతి సోదరునిగా నటించారు. ఇక అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా విషయానికి వస్తే.. ఈ సినిమా నుంచి మాస్ సాంగ్ 'నాయాల్ది' రిలీజ్ కాగా ఆకట్టుకుంటోంది. ఇప్పుడు తాజాగా తల్లీకొడుకుల అనుబంధాన్ని తెలిపే 'ముచ్చటగా బంధాలే' సాంగ్ సైతం ఆకట్టుకుంటోంది. మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ శనివారం జరగనుంది. ఈ ఈవెంట్‌కి ఎన్టీఆర్ చీఫ్ గెస్ట్‌గా హాజరు కానున్నారు.





OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036